# ప్రో. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం
## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్
## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది:01.07.2020(బుధవారం ఉదయం) వరకు

<u>బులెటిన్ నెం . XXXI/51/2020</u> <u>తేది:26.06.2020</u>

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 30-37 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-29 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 30-39 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-28 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- రాబోవు ఐదు రోజులలో వర్షాలు పడే సూచనలున్నందున రైతులు వర్షాధారంగా సాగుచేసే పంటలైన సోయాచిక్కుడు, జొన్న, కంది, పెసర, ప్రత్తి మొదలగు పంటలను విత్తుకోవాలి.
- నీరు సంవృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు మధ్యకాలిక వరి రకాల నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) వరి విత్తనాన్ని జూన్ నెలలో నారుమడి పోసుకోకూడదు.
- తేలిక పాటి నేలల్లో ప్రత్తి మరియు సోయాచిక్కుడును వర్షాధార పంటలుగా సాగు చేయరాదు.
- పెసర, సోయాచిక్కుడు పంటలలో కిలో విత్తనానికి 2.5 గ్రా. కార్బండజిమ్ మరియు 30గ్రా. కార్బోసల్ఫాన్ మందును కలిపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.
- కంది మరియు ప్రత్తి (1:4 లేదా 1:6), కంది మరియు జొన్న (1:4), కంది మరియు సోయాచిక్కుడు (1:7) పంటలను అంతరపంటలుగా సాగుచేసుకోవాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాట, వంగ మరియు మిరప నారుమళ్ళు పోసుకోవాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.

- అధిక వర్షాలు మరియు ఆకాశం మేఘావృతమై ఉండడం వలన కూరగాయ పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు ఈ క్రింది యాజమాన్య పద్ధతులు పాటించవలెను.
  - 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి నారుమడిని పూర్తిగా తడపాలి.
  - నారుమళ్ళలో మురుగు నీటి వసతిని ఏర్పాటు చేసుకోవాలి.
  - విత్తే ముందు కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ మరియు 3 గ్రా. కాప్టాన్ చొప్పున విత్తనా శుద్ధి చేసి నారుమడిలో రసం పీల్చే పురుగులు మరియు ఆకుమచ్చ తెగుళ్ళను నివారించవచ్చును.
  - విత్తనాలను ఎత్తైన నారుమళ్ళలో 10 సెం. మీ ఎడంతో వరుసలలో విత్తుకోవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. సెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE**
**PERIOD ENDING 01.07.2020 (Till Wednesday morning)**

**BulletinNo.XXXI/51/2020** **Dt:26.06.2020**

During the last three days light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 30-37$^0$C and 21-29$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at few places over different parts of the state during the next five days. The maximum and minimum temperatures are likely to range between 30-39$^0$C and 22-28$^0$C respectively.

**WEATHER BASED AGRO-ADVISORIES**

- By utilizing the already received and forecasted rainfall for next five days farmers are advised to take-up sowing of Redgram, Cotton, Jowar, Soybean, Greengram etc., as rainfed crops.
- Farmers are advised to raise rice nurseries of medium duration varieties wherever sufficient water is available.
- Don't sow the paddy nurseries using Telangana Sona (RNR 15048) in the month of June.
- Do not sow Cotton and Soybean in light soils under rainfed conditions.
- Sow the Greengram, Soybean after seed treatment with Carbendazim @ 2.5 g and Carbosulfan @ 30 g per kg of seed.
- Take-up sowing of Redgram + Cotton (1:4 or 1:6) ratio and Redgram + Jowar (1:4) ratio and Redgram + Soybean (1:7) ratio as intercrop.

**Vegetables**

- If incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Take-up nursery sowing of Tomato, Brinjal and Chillies
- Take-up direct sowing of Gourds, Beans and Bhendi wherever irrigation facility is available.
- Prevailing continuous rains and cloudy weather is congenial for incidence of damping off in vegetable nurseries. To control, adopt the following measures,
  - Drench nursery bed with Copper-Oxy-Chloride @ 3 g per litre of water.
  - Provide adequate drainage.
  - Treat the seed with Imidachloprid @ 5g and Captan @ 3g per kg seed to prevent the incidence of sucking pests and leafspot disease in nursery.
  - Raise the nursery bed and sow the seeds in a row at a distance of 10 cm.

**Principal Scientist (Agro)& Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**